# అంతర్జాతీయ చెస్ రేటింగ్ సాధించిన రామ్ నచ్చికేత్



## అంతర్జాతీయ ఫిడే చెస్ రేటింగ్‌లో 1503 రేటింగ్ సాధించి సత్త

పాల్వంచ : ఇటీవలే విజయవాడలో జరిగిన అంతర్జాతీయ ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంట్లో భద్రాద్రి జిల్లా పాల్వంచ పట్టణంలోని KTPS సి కాలనీకి చెందిన స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షుడు చిలకబత్తిని వీరయ్య, ధనలక్ష్మి (7స్టేజ్ ADE)ల చిన్న కుమారుడు చిలకబత్తిని రామ్ నచ్చేకేత్(10) స్థానిక నవభారత్ పబ్లిక్ స్కూల్లో ఆరో తరగతి చదువుతున్న ఈ బాబు చెస్ పై కనబరుస్తున్న ఆసక్తిని గుర్తించిన తల్లిదండ్రులు బాబుని ప్రోత్సహిస్తూ, పట్టణానికి చెందిన కోచ్ MD. అన్వర్ దగ్గర రెండు సంవత్సరాల నుండి శిక్షణ ఇప్పిస్తున్నారు. కొద్ది రోజులకే నచ్చికేత్ చేస్‌లో ముత్యంలా తయారైనాడు. అండర్ 11 లో ఆరు ఆల్ ఇండియా చెస్ టోర్నమెంట్ లు మరియు మూడు అంతర్జాతీయ చేస్ టోర్నమెంట్ లు. అంతర్జాతీయ రాపిడ్ జస్ట్ టోర్నమెంట్ ఒకటి ఆడటం జరిగింది. CBSE జోనల్ గేమ్స్‌లో స్కూల్ తరపున అండర్ 11 కెప్టెన్ గా వ్యవహరిస్తున్నాడు. ఈ సంవత్సరం జులై 12,13, 14 తేదీలలో విజయవాడలో జరిగిన అంతర్జాతీయ చేస్ రేటింగ్ టోర్నమెంట్లో మంచి ప్రతిభ కనబరిచినందుకు ఆగస్టులో ప్రకటించిన అంతర్జాతీయ ఫిడే చెస్ రేటింగ్ లో 1503 రేటింగ్ సాధించి సత్త చాటాడు. అంతర్జాతీయ స్థాయిలో దేశ గౌరవాన్ని నిలబెడుతూ చేస్ లో రాణించడమే తన ధ్యేయమని చెప్పాడు. అతి చిన్న వయసులో, చెస్ ఆట నేర్చుకున్న రెండు సంవత్సరాలకే అంతర్జాతీయ చెస్ రేటింగ్ సాధించినందుకు స్వేరో ఛైర్మన్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు, స్వేరో కన్వీనర్ దుర్గయ్య , స్కూల్ ప్రిన్సిపాల్ ఎంవి రెడ్డి. ఉపాధ్యాయులు, PETలు, కోచ్ అన్వర్, తోటి విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.





## స్వతంత్ర సమరయోధులకు శాల్వతో సత్కరించిన బ్యాంకు ఉద్యోగులు

భీమదేవరపల్లి వాయిస్ టుడే ఆగష్టు 13: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని స్వాతంత్ర్య సమరయోధులకు సన్మాన కార్యక్రమాలునిర్వహిస్తున్నమని బ్యాంక్ ఉద్యోగులు తెలిపారు. ఈ మేరకు హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని స్వతంత్ర సమరయోధుల భవనంలో సుమారు 50 మంది స్వాతంత్ర్య సమరయోధులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. దేశ స్వతంత్రం కోసం పోరాడిన స్వతంత్ర సమరయోధులను సన్మానించడం అదృష్టంగా భావిస్తున్నామని బ్యాంకు ఉద్యోగులు తెలిపారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిజిఎం రాకేష్ కుమార్ ఆదేశానుసారం ఈనెల 15వ తేదీ స్వతంత్ర దినోత్సవం వరకు ఈ సన్మాన కార్యక్రమాలనునిర్వహిస్తామన్నారు. కార్యక్రమాలకు రాని స్వతంత్ర సమరయోధుల ఇండ్లకు వెళ్లి కూడా సత్కరించడం జరుగుతుందన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేస్తున్న కార్యక్రమం పట్ల స్వతంత్ర సమరయోధులు సంతోషం వ్యక్తం చేశారు. స్వతంత్ర సమరయోధులకు పెన్షన్ అందడంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే ఆయా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్లతో మాట్లాడి సరి చేసుకోవాలన్నారు. స్వతంత్ర సమరయోధుల పెన్షన్ల సమస్యల విషయమై ప్రతి ఏడాది అక్టోబర్ – నవంబర్ నెలల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు.



## లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

భీమదేవరపల్లి వాయిస్ టుడే ఆగస్టు 13 : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి, గట్లనర్సింగాపూర్ గ్రామాలలో పలువురు లబ్ధిదారులకు మంగళవారం కళ్యాణలక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రెవెన్యూ అధికారులు,కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూఅధికారులు నరసింహనాయక్,రాజు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్టంపల్లి ఐలయ్య,యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గజ్జెల సురేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అశోక్ ముఖర్జీ, ఆదరి రవి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హనుమాన్ దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



సుల్తానాబాద్,పెద్దపెల్లి జిల్లా ఆగస్టు13(వాయిస్ టుడే) ఆంజనేయ స్వామి దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. మంగళవారం మండలంలోని కందునూరి పల్లి గ్రామంలో గల శ్రీ సంకట వియోచన రామభక్త హనుమాన్ దేవాలయ రెండవ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై న ఎమ్మెల్యే ను ఆలయ కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల్లో భక్తి భావం పెంపొంది శాంతియుత వాతావరణంలో ప్రజలందరూ సుభిక్షంగా జీవించాలని అలాగే హనుమాన్ దీవెనలతో రానున్న రోజుల్లో పాడి పంటలు తో ప్రజలు విరాజిల్లాలని భగవంతుని ఆశీస్సులతో అష్టైశ్వర్యాలు కలగాలని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వినుపాల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, పన్నాల రాములు, తిరుపతి, అమీరిశెట్టి రాజలింగం చిలుక సతీష్, సంతోష్ రావు,లతోపాటు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు భక్తులు మహిళలు యువత ప్రజలు పలువురు పాల్గొన్నారు..

## ప్రపంచ అవయవదాన దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ చే అవగాహన




సుల్తానాబాద్,పెద్దపెల్లి జిల్లా ఆగస్టు13(వాయిస్ టుడే) లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ అవయవదాన దినోత్సవం పురస్కరించుకొని.పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు అవయవ దానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏటా ఆగస్టు పదమూడున అవయవదాన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తారని... మనిషి చనిపోయిన తర్వాత అతని అవయవాలు ముఖ్యంగా కళ్ళు, గుండె, ఊపిరితిత్తులు, కాలేయం, కిడ్నీలు, చర్మం, స్వరపేటిక ఇలా మనిషి దేహంలోని ముఖ్యమైన అవయవాలు ఎనిమిది మంది వ్యక్తులకు పనిచేస్తాయని అలాగే అత్యవసర పరిస్థితిలో ఉన్న వారికి లేదా ప్రమాదవశాత్తు అంగవైకల్యం కలిగిన వారికి దానం చేసి చనిపోయిన తర్వాత కూడా వారిలో మన అవయవాలు పనిచేస్తూ వారిని బ్రతికించడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రపంచవ్యాప్తంగా ఏటా ఐదు లక్షల మంది ప్రమాదవశాత్తు అవయవాలు కోల్పోయి మరణిస్తున్నారని అందువలన ప్రతి ఒక్కరూ అవయవ దానంపై ఇతరులకు అవగాహన కలిగించి, మరణానంతరం మానవ దేహాన్ని లేదా అవయవాలను దానం చేయడానికి మన వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా చీఫ్ కో–ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా కో–ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, పాఠశాల డైరెక్టర్ మాటేటి క్రిష్ణప్రియ ఉపాధ్యాయులతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు..

# ప్రజా పాలన చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ విమర్శలు

## కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్



భీమదేవరపల్లి వాయిస్ టుడే ఆగష్టు 13: రైతు రుణమాఫీ చేస్తుంటే ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై, పొన్నం ప్రభాకర్ పై చేసిన ఆరోపణలు ఖండించారు. హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడితే మంత్రిపై సుదర్శన్ రెడ్డి అహంకారంతో మాట్లాడడంమంచిదికాదన్నారు. కాంగ్రెస్ పార్టీని అవినీతి అనే ముందు ఢిల్లీ మద్యం కేసులో కెసిఆర్ కూతురు ఎమ్మెల్సీ కవిత అరెస్టై ఇప్పటికే జైల్లో ఉన్న విషయం సుదర్శన్ రెడ్డికి కనపడట్లేదా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజా పాలన అందిస్తున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. 2 లక్షల రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు సవాల్ చేసి ఇప్పుడు తోక ముడుస్తున్నాడని ఎద్దేవాచేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన ప్రతి అవినీతి కుంభకోణంలో హరీష్ రావు పాత్ర ఉందని ఆరోపించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన పోరాటం పార్లమెంటులో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా ఆంధ్ర ఎంపీలతో చేసిన పోరాటం తెలంగాణ ప్రజలే కాకుండా దేశవ్యాప్తంగా అందరికీ తెలుసన్నారు.

అలాంటి పొన్నం ప్రభాకర్ పై విమర్శలు చేయడం సరికాదని అన్నారు. రైతు రుణమాఫీ విజయవంతంగా కొనసాగుతుందని ఆగస్టు 15న మూడో విడత కూడా పూర్తవుతుందని, అప్పుడు బిఆర్ఎస్ నాయకుల ఉనికి ప్రశ్నార్థకం అవుతుందని అయోమయంలో మాట్లాడుతున్నారని అన్నారు. బ్యాంక్ అకౌంట్ లో ఆధార్ కార్డుల విషయంలో సాంకేతిక సమస్యలు ఉన్న వాటి గురించి కూడా ప్రభుత్వం పరిశీలిస్తుందని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పౌర సరఫరాల శాఖ నిర్వహణ సరిగా చేయకపోవడమే కాకుండా ఆ శాఖలో అవినీతికి అవకాశాలు కల్పిస్తూ సుమారు 50 వేల కోట్ల వరకు అప్పులు చేసిన విషయం బిఆర్ఎస్ నాయకులు మర్చిపోతున్నారని దుయ్యబట్టారు. ఆర్టీసీ స్థలాల లీజు పేరిట బిఆర్ఎస్ నాయకులు దశాబ్దాల వరకు లీజు దక్కించుకున్న విషయం ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి విషయంలో బయటపడిన నేటికి మేకపోతు గంభీర్యం ప్రదర్శిస్తుండడం వారికే చెల్లుతుందని అన్నారు.



## కావేటి పరమేశ్వర్ గురుస్వామి స్వామికి "అయ్యప్ప సేవా రత్న" అవార్డు ప్రధానం

కరీంనగర్ ఆగస్టు 13(వాయిస్ టుడే)కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన కావేటి పరమేశ్వర్ గురు స్వామికి అయ్యప్ప సేవా రత్న అవార్డును ప్రధానం చేశారు. తమిళనాడు రాష్ట్రంలోని కాంచీపురంలో జరిగిన "అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ" జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 18 మంది గురుస్వాములకు అయ్యప్ప సేవా రత్న అవార్డులను అందించారు. ఫౌండర్, మేనేజింగ్ ఫౌండర్ ట్రస్టీ పి.ఎన్.కే మీనన్, అధ్యక్షుడు అయ్యప్ప దాస్, ప్రధాన కార్యదర్శి బేతి తిరుమలరావు ఆధ్వర్యంలో శబరిమల అయ్యప్ప దేవాలయ మాజీ మేల్ శాంతులు శశికుమార్, దామోదరన్ నంబూద్రీ అయ్యప్ప సేవా రత్న అవార్డును కావేటి పరమేశ్వర్ స్వామికి అందించారు. ఈ సందర్భంగా కావేటి పరమేశ్వర్ గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి అనుగ్రహంతో కరీంనగర్ జిల్లాలో అయ్యప్ప మాలధారణ చేసే స్వాములు, అయ్యప్ప సేవ సమితి సభ్యుల ఆశీస్సులు, సహకారంతోనే ఈ అవార్డు లభించిందన్నారు. అవార్డు రావడం సంతోషకరంగా ఉందని, ముఖ్యంగా ఈ అవార్డును జీవిత భాగస్వామి కావేటి శైలజ, కరీంనగర్ అయ్యప్ప భక్తులకు అంకితమిస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు. నిరంతర అయ్యప్ప స్వామి నామస్మరణతో మరింతగా అయ్యప్పకు సేవ చేసుకోవడానికి, మాల ధారణ చేపట్టే అయ్యప్పలకు తగిన తోడ్పాటును అందించడానికి, సేవ చేయడానికి తగిన కృషి చేస్తానని గురుస్వామి కావేటి పరమేశ్వర్ ఈ సందర్భంగా తెలిపారు. తన సేవను గుర్తించి అవార్డును అందించిన కమిటీకి, సీనియర్ గురుస్వాములకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలు తోడ్పాటు కావాలి: జిల్లా కలెక్టర్

వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: ఇందిరా మహిళ శక్తి కార్యక్రమాలను ఉపయోగించుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని గ్రామంలో ప్రతి మహిళలకు ఆర్థిక తోడ్పాటు అందించి ఆర్థికంగా నిలుదొక్కుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కోరారు. మంగళవారం ఎలుకతుర్తి మండలంలోని జిలుగుల గ్రామంలో మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా శక్తి సంబంధించిన 14 అంశాల్లో మహిళలు ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో మండల సర్వే అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమం వారిగా నాటుకోళ్ల మదర్ యూనిట్, పాడి గేదెలు, ఆవులు , మైక్రో ఎంటర్ ప్రైజస్ లు, కిరాణా షాపులు, పిండి గిర్ని , కంగన్ హాల్ ఇంకా ఇతర యూనిట్లలో తమ తమ ఆర్థిక పరిస్థితిని బట్టి ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో ఉన్న ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ సమాఖ్య సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ (%వాఎ+%) సభ్యులతో మాట్లాడారు. జిలుగుల గ్రామంలోని వేముల మధులిక కుటుంబానికి శ్రీనిధి నుండి లక్షరూపాయలు, వి.ఓ నుండి 90వేల రూపాయల యూనిట్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ శ్రీధర్, డిపిఎమ్ఎస్ శ్రీకాంత్, ప్రకాష్ , మండల ఎమ్మార్వో, ఎంపీడీవో, గ్రామ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

### విద్యార్థులతో భోజనం చేసిన కలెక్టర్..

ఎల్కతుర్తి సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల కళాశాలలోకలెక్టర్ ప్రావీణ్య సందర్శించారు. ఇందులో భాగంగా కలెక్టర్ పాఠశాలను, ప్రతి తరగతి గదిని పరిశీలిస్తూ విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మార్వో బౌసింగ్, ఎంఈఓ రామకృష్ణ రాజు ఎంపీడీవో విద్యాసాగర్, ఎంఎన్ఓ వెంకటరమణ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ నాగేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ హేమలత, పత్రిక పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.



## స్కాలర్షిప్ విడుదల కోసం పోస్ట్ కార్డు ద్వారా వినతి

ఇల్లంతకుంట: ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వేదశ్రీ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు స్కాలర్షిప్ లు విడుదల చేయాలని పోస్టు కార్డు ద్వారా వినతినీ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వేదశ్రీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బత్తిని ఆంజనేయులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో డిగ్రీ పీజీ కళాశాలలు నడపలేని పరిస్థితుల్లో ఉన్నాయనీ అన్నారు. అధ్యాపకులకు జీతాలు చెల్లించలేక, విద్యార్థులకు స్కాలర్షిప్ లు రాక కాలేజీ యజమాన్యాలు ఇబ్బందులో ఉన్నాయని అన్నారు. కావున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులను,అధ్యాపకులను, కాలేజీ యజమాన్యాల ఆదుకోవాలని కోరారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లను, ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో అధ్యాపకులు ఏనుగుల శ్రీనివాస్, చిలుకల రమణారెడ్డి, గొర్ల సురేందర్ యాదవ్,పాల్గొన్నారు.